తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
9 ఏప్రిల్ 2024

పేజీలు : 08








## తెలుగువారి తొలిపండుగ

# ఉగాది నేడు

### పండుగకు పచ్చడి, పంచంగశ్రవణం ప్రత్యేకం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** 'ఉగాది' తెలుగు వారికి మొదటి పండుగ.. కొత్త సంవత్సరంలో ఉగాది తోనే పండుగలు ప్రారంభం అవుతాయి. యుగానికి ఆది తొలి రోజు అనే అర్ధంలో ఉగాది పేరు వచ్చింది. ఉగాది తెలుగు సంవత్సారాది. నూతన సంవత్సరానికి కొత్త భవిష్యత్తుకు ఆహ్వానం పలుకుతూ జరుపుకునే పండుగ ఇది. ఉగాది అంటేనే షడ్రుచుల సమ్మేళనం. జీవితపు పరమార్థాలు, సుఖదు:ఖాలు, సంతోష, విషాదాలు, కోపతాపాలు ఇవన్నీ మన జీవితాన్ని నిర్ధేశిస్తాయి. వీటిల్లో ఏది ఎక్కువ, తక్కువ అయినా జీవితం అర్థం లేకుండా గడుస్తుంది. అలా కాకుండా జీవితంలో అన్నింటిని సమభాగం చూపించేదే ఉగాది పచ్చడి. ఇది ఈ పండుగకు ప్రత్యేకమని చెప్పవచ్చు. తీపి, పులుపు, చేదు అన్నిరకాల కలయికతో పచ్చడి తయారు చేస్తారు. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం, ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక. ఉగాది మిగతా 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక
# సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఈఓ వాసంతి, డిఆర్‌డిఓ కౌసల్యాదేవిలతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి మిగతా 2లో..

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

- నీటి సరఫరాకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి..
- ప్రత్యేక అధికారి గోపి, కలెక్టర్ భవేశ్ మిశ్రా..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రస్తుత వేసవిలో పక్కా ప్రణాళికతో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి మిషన్ భగీరథ, ఇంట్రా, మునిసిపల్, విద్యుత్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓలతో త్రాగునీటి సరఫరాపై డాక్టర్ గోపి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకై రాష్ట్ర స్థాయి అధికారులను జిల్లాలకు నియమించిందని, దీన్ని బట్టి త్రాగునీటికి ఎంత ప్రాధాన్యత నిస్తుందో అందరు గమనించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణతో త్రాగునీటి సరఫరాపై ముందుకు వెళుతున్నదని, ఎక్కడెక్కడ సమస్యలు వస్తున్నాయో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని అన్నారు. నీటి సరఫరా పైప్ లైన్ తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను తన దృష్టికి తేవాలని తెలిపారు. జిల్లా స్థాయి అధికారి నుండి గ్రామ స్థాయి సిబ్బంది వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్రాగునీటి సరఫరాపై సమీక్షలు చేస్తున్నారని, అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం అనుకున్న దానికంటే తక్కువ వర్షపాతం నమోదైనందున మంచినీటి వనరుల్లో నీరు తగ్గిపోయి. మంచినీటికి సమస్య ఏర్పడిందని అన్నారు. రానున్న రెండు నెలలు మంచినీటి సరఫరాకు అత్యంత కీలకమని నిరంతర పర్యవేక్షణతో మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రిడ్, బోర్ వెల్స్ సమస్య వచ్చినా ప్రత్యామ్నాయంగా మంచినీరు సరఫరా జరగాలని అందుకు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని అన్నారు. అదనంగా నీటిని వినియోగిస్తున్న ప్రాంతాలల్లో నియంత్రణ చర్యలు చేపట్టేందుకు గేట్ వాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మిగతా 2లో..

# మాయమాటల కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

- మోడీ నేతృత్వంలోనే భారత్ నెం.1గా ఎదుగుతుంది
- బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** మాయ మాటల కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, మోడీ నేతృత్వంలోనే భరత్ నెంబర్ వన్ గా ఎదుగుతుందని, బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని మాగార్డెన్ లో సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నిక ల్లో విజయానికి సిద్ధమయ్యేందుకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనీ స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జాఫర్ ఘడ్ మండలాల విస్తృత స్థాయి సమావేశం బిజెపి జనగామజిల్లాఅధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన అరూరి రమేష్ మాట్లాడుతూ ఈపార్లమెంట్ ఎన్నికల్లో మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ నాయకత్వాన్ని ప్రజలందరు కోరుకుంటున్నారని, ప్రపంచమే భారత్ వైపు చూసేలా చేస్తున్న ఘనత నరేంద్రమోడీది అని అన్నారు. శత్రు దేశాలకు కంటిమీద కునుకులేకుండా చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అని, మోడీ నేతృత్వంలోనే భారత్ నెంబర్ వన్ గా ఎదుగుతుందని దేశాన్ని లూటీ చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు దేశం నుంచి తరిమికొట్టబోతున్నారని, ఒక్కో కార్యకర్త సైన్యంలా పనిచేయాలని మిగతా 2లో..

# ఉగాది శుభాకాంక్షలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా ప్రజలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు వారి నూతన సంవత్సరం ప్రజలందరీ జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి
- అప్పలరావుపేట గ్రామంలో క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా పరిశీలన



**నర్సంపేట జనం సాక్షి (ఏప్రిల్ 8) :** వేసవిలో నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో మండలంలో గ్రామాల వారిగా వేసవిలో తాగునీటి సరఫరా కొరకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం నెక్కొండ మండలంలోని అప్పాలరావుపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సరఫరా అవుతున్న నీటి సరఫరా తీరును పరిశీలించారు. మిషన్ భగీరథ కు ప్రత్యామ్నాయంగా అవసరమైనచో గ్రామంలో గల వ్యవసాయ బావిని పరిశీలించి ఏప్పటికప్పుడు శుభ్రంతో పాటు క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, శాఖ సంయుక్త సంచాలకులు ఉష దయాల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ రాజేష్, ఎంపీఓ సతీష్ వి ఎస్ ఓలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి

**బచ్చన్నపేట ఏప్రిల్ 8 ( జనం సాక్షి) :** తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో కళాజాత నిర్వహించారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు నూతన ఓటును నమోదు చేసుకోవాలని ఓటు అనేది తెల్ల కాగితం కాదని భావితరాలకు బతుకు బాట చూపే మార్గమని అన్నారు. కార్యక్రమంలో కళాకారులు బానోత్ గణేష్, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కారు పోతుల సోమయ్య, కె మిడి కనకరాజు, బెజ్జరి చంద్రశేఖర్, పిన్నింటిరత్నం, అనపర్తి సప్న, చల్ల మమత, రంజాన్ బి.చల్ల చామంతి, చెదిరి పద్మ ఉన్నారు

## ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దు..

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో. (జనంసాక్షి):** బాధితుల ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన 12 ఫిర్యాదులను బాధితుల నుంచి ఎస్పీ స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సమస్యలను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. శాంతి భద్రతలు ఇతర సమస్యలపై బాధితులు తీసుకొచ్చే ఫిద్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పోలీసు అధికారులు పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

సంబంధించి అమ్మా ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితంగా పనులు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన పూర్తి కావాలని అన్నారు. కమిటీల ఆధ్వర్యంలో 25వేల రూపాయల లోపు చిన్న చిన్న పనులను మరమ్మతులు టాయిలెట్లు విద్యుత్ సరఫరాల ఇబ్బందులు తదితర మే 10 లోగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పని ప్రారంభించే, పూర్తయ్యే సమయాన్ని ఖచ్చితంగా పేర్కొనాలన్నారు. రాగల 15 రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో విద్యుత్, నీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఈ సమీక్షలో లీడ్ బ్యాంక్ ఆఫీసర్ హవేలీ రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిఇలు, ఏఈలు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, ఏపీఎంలు, ఎమ్మెన్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 08(జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య గారు కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం వెంకటాపురం మండల కేంద్రం లో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ గారి అధ్యక్షతన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య గారు హాజరై, మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గారిని గెలిపించే దిశగా అడుగులు వేయాలని, ఒక్కో కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజక వర్గ కో ఆర్డినేటర్ దుర్గారావు, మండల సీనియర్ నాయకులు, పిఏసిసి చైర్మన్ చిడెం మోహన్ రావు, బాలసాని శ్రీను, బాలసాని వేణు, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ, జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పాలకుర్తి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఈనెల13 నుండి 23 వరకు జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆధ్యాయనోత్సవం బ్రహ్మోత్స వాలను జయప్రదం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ఆవిష్కరించారు. 17న నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవము తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రామాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని ఒక మున్సిపాలిటీ, 241 గ్రామ పంచాయతీలకు భీం గన్ పూర్ (గొల్లబుద్దారం), రామప్ప, గన్ పూర్, భీం గన్పూర్ (కోనంపేట) పంప్ హౌస్ లు ద్వారా త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రెండు నెలలు నీరు సరఫరా చేసేందుకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో సమ్మర్ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, భూపాలపల్లి మున్సిపాలిటీని ఆరు జోన్లుగా విభజించి మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి కాకుండా 68585 మంది జనాభా ఉన్నారని, 13717 మిషన్ భగీరథ కుళాయిలు, 3347 సింగరేణి కుళాయిల ద్వారా ప్రతి రోజు మంచి నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 20.70 ఎం ఎల్ డి నీళ్లు సరఫరా జరుగుతున్నదని అన్నారు. 81 బోర్ వెల్స్, 30 చేతి పంపులు, 2 ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత 15 రోజుల క్రితం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 21 అక్రమ నీటి కుళాయిలు గుర్తించి తొలగించినట్లు తెలిపారు. ప్రతి రోజు నీటి సరఫరాపై ప్రజల స్పందన తెలుసుకుంటున్నామని, ఎక్కడైనా సమస్య వస్తే కంట్రోల్ రూముకు ఫోన్ చేస్తే తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 14 ఫిర్యాదులు రాగా పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 241 గ్రామపంచాయతీల్లోని 624 ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులు, 1263 బోర్ వెల్స్, 1739 చేతి పంపులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## మాయమాటల కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ది చెప్పాలి

పిలుపునిచ్చారు. దేశం కోసం ధర్మం కోసం ప్రజల్ని చైతన్యవంతం చేయా లని,పదేళ్ల మోడీ పాలన ఫలాలను మారుమూల పల్లె లకు చేరవేయాలని,ఎవరు ఈదేశానికి ప్రధాని అయితే ఈదేశం అన్ని రకాలుగా అభివృద్ధిచేస్తారో వారికి ఓటు వేసి గెల్పించాలని, దేశం కోసం మోదీ పనిచేస్తున్నారని మోదీ కోసం మనం పని చేయాలని మూడవసారి ప్రధానిగా గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ ఎంపిగా నన్ను కూడా ఆశీ ర్వదించి గెల్పించి ఢిల్లీ పంపల్సిందిగా ప్రజలను కోరా రు. అన%శీ%తరం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండ లాలకుచెందిన పలువురు వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీలో చేరగా వీరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి,పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్,మాజి ఎమ్మెల్యే ధర్మారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయ రామరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు టి రాజేశ్వరరావు, పార్ల మెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, నియోజకవ ర్గ ప్రబారి తుమ్మల మురళీధర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి,మెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెం ధర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొజ్జపల్లి సుభాష్ పాల్గొన్నారు.

# తెలుగువారి తొలి పండుగ ఉగాది నేడు

తెలుగు సంవత్సారాది. కొత్త సంవత్సరానికి కొత్త భవిష్యత్తుకు ఆహ్వానం పలుకుతూ జరుపుకునే నిత్య నూతన పండుగ. ప్రభుత్వ సెలవు దినాల్లో ఉగాది పర్వదినం ఒకటి. రోజు మొత్తం వివిధ కార్యక్రమాలతో సాగే పండుగ ఈ ఉగాది. ఉదయం అభ్యంగనస్నానంతో మొదలైన ఈ పండుగ సాయంత్రం పంచాంగ శ్రవణంతో ముగుస్తుంది. ఉగాదినాడు పంచాంగశ్రవణం తప్పని సరిగా వినాలి. దీనివల్ల సంవత్సరం మొత్తం ఎలా జరగబోతుందో తెలుస్తుంది. ఈ పండుగకు ఇదే పెద్ద హైలేట్. మరే పండుగకీ లేని పంచాంగశ్రవణం స్పెషలిటీ ఉగాది సొంతం. కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితుల గురించి తెలుసుకోవడానికి అవసరమైన గ్రహశాంతులు జరిపించుకుని సుఖంగా ఉండటానికి పండితులు పంచాంగ శ్రవణం చేస్తారు. పంచాంగం అంటే అయిదు అంగములు అని అర్థం. అవి తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణంలు. వీటన్నింటీనీ తెలిపేదే పంచాంగం. తిథి, వార, నక్షత్ర, యోగ, కరుణ ఫలితాన్ని తెలుసుకుంటే గంగాస్నానం చేసినంత పుణ్యం వస్తుందని పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం అందరు ఇంగ్లీషు క్యాలెండర్ నే ఫాలో అవుతున్నారు కానీ, శుభకార్యాలు, పూజాలకు, పితృదేవతారాధన వంటి వాటికి తప్పనిసరిగా పంచాంగాన్ని వాడుతున్నారు. పూర్వం పంచాంగం తాటాకుల మీద రాయబడేది కాబట్టి అందరికి అందుబాటులో ఉండేకపోయేది. అందుకే ఉగాది రోజు ఊరు మొత్తం గుడిముందో, లేక ఏదైనా ప్రదేశంలోనో ఒక చోట చేరి పంచాంగ శ్రవణం చేసేవారు. కానీ ఇప్పుడు పంచాంగం అందిరికి అందుబాటులోకి వచ్చేసింది. దీంతో పంచాంగ శ్రవణాల ప్రాముఖ్యతా తగ్గిపోయింది. ఊరు మొత్తం కలిసి చేసుకునే ఈ పండుగ ఇప్పుడు గుళ్లకు మాత్రమే పరిమితమైంది.

# విద్యాసంస్థల్లో ముందస్తుగా ఉగాది వేడుకలు

- ఆలరించిన చిన్నారుల నృత్యాలు...
- నోరూరించిన వంటకాలు...





**బాసర, ఏప్రిల్ 8 (జనం సాక్షి)** బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం, హంస వాహిని విద్యాసంస్థల్లో సోమవారం ముందస్తుగా ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకోగా పలువురు విద్యార్థులు నోరూరించే వంటకాలను తీసుకొచ్చి పాఠశాలనే కుటుంబంగా భావించి నోరూరించే వంటకాలను ఒకరినొకరు పంచుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడిని సేవించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ జారి కొట్టే బాబురావు, హంస వాహిని పాఠశాల ప్రిన్సిపల్ ఓంకార్ దేశాయ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని కోరుతూ పాఠశాలలో పూజ కార్యక్రమాలు నిర్వహించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, పోషకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### ప్రభుత్వ విప్,డాక్టర్ రామచంధర్ నాయక్



**డోర్నకల్,ఏప్రిల్ 8(జనం సాక్షి) :** ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ నాడు పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు పచ్చడి తీసుకొని అందరూ మధురాను భూతిని అనుభవించాలని ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు.రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామచందర్ నాయక్ అన్నారు. దేశంలో ఉన్న ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే ప్రజా నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలని ఆయన కోరారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

**భీమిని, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం భీమిని, కన్నెపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో పైప్ లైన్ లీకేజీలు, బోర్ రిపేర్లు కానీ 12 గంటల లోపల చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీలలో కనీసం 200 ల మంది ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం బెల్లంపల్లిలోని కాళోజి శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. కళాశాల క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

**గ్రంథాలయ సంబంధిత విషయాలపై అవగాహన**

కళాశాల ఆంగ్ల విభాగం అధ్యాపకులు అల్లం తిరుపతి, ఎన్ ఝాన్సీ, ఎస్ రజితల ఆధ్వర్యంలో బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు సోమవారం ఉదయం కళాశాల నుంచి బయలుదేరి బెల్లంపల్లి పట్టణంలోని కాలోజీ శాఖ గ్రంథాలయానికి చేరుకున్నారు. అక్కడ గ్రంథాలయ అధికారి ఉప్పు గోపి విద్యార్థులకు గ్రంథాలయంలోని వివిధ విభాగాలను చూపించారు పోటీ పరీక్షల విభాగం వివిధ పుస్తకాల విభాగాలను గూర్చి వివరించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి అనేక కార్యక్రమాలు ముందు ముందు కూడా చేపడుతామని ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చిట్యాల ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** ఇటీవల మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ హనుమకొండలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం 2006 /2007 పదవ తరగతి స్నేహితులు పదివేల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు బండి రాజు, ముస్కె చిరంజీవి, పూదరి మహేందర్, గురుకుంట్ల కిరణ్, నేపాలి రాకేష్, అనిల్, మహేందర్, డిజె ప్రభు, కిషోర్, గాజె సురేష్, లక్ష్మణ్, జితేందర్, రఘుపతి, షఫీ, శ్రీను, రాజ్ కుమార్, సురేష్, రఘుపతి, రాము, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాల పోరాట సమితి కమిటీలు రద్దు

- వ్యవస్థాపకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 08 , (జనంసాక్షి) :** తెలంగాణ మాల పోరాట సమితి (టీఎంపిఎస్) ఆవిర్భావం 2010 లో జరిగి నేటికీ 14 సంవత్సరాలు అయిందని 2 సంవత్సరాలకు ఒకసారి అన్నికమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని, ఇప్పటికి 8 సార్లు కమి టీలు ఎన్నుకోవడం జరిగిందని కాబట్టి నేటి రోజున తెలంగాణ మాల పోరాట సమితి అన్ని కమిటీలురద్దు చేయడం జరిగిందని టి ఎమ్ పి ఎస్ వ్యవస్థాపకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో 9వసారి బూత్ కమిటీ లనుండి రాష్ట్ర కమిటీ ల వరకు ఎన్నుకోవడం జరుగుతుంది కాబట్టి ఈ రోజు నుండి టీఎంపీఎస్ లో కొత్తగా భాద్యతలు తీసుకున్నావారు మాత్రమే ప్రెస్ కు గాని , సోషల్ మీడియా కు గాని ఏదైనా సరే మాట్లాడాని కి , ప్రచారం చేయడానికి అర్హులు అని,ఈ విషయాలు నాయకులు, కార్యకర్తలు గమనించగలరని అన్నారు. ప్రస్తుతం టిఎంపిఎస్ ముందుకు పోవడం గురించి ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్చార్జిలను నియమి స్తామని తెలంగాణ మాలపోరాట సమితివ్యవ స్థాపకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. అవి ఆదిలాబాద్ కు అంకేశ్వరపు రమేష్, నిజామాబాద్ కు శ్రీరాముల పైడి, కరీంనగర్ కు భోగం నర్సయ్య, మెదక్ కు దాసరి రాజు, వరంగల్ కు మేడిపల్లి రాణి, ఖమ్మం కు దామళ్ళ దేవకరుణ,నల్లగొండకు గునిగంటి రమేష్, హైదరాబాద్ కు తరాల శంకర్,రంగారెడ్డికి ఆర్ల శంకర్, మహబూబ్ నగర్ కు మెరుగు నర్సింహా స్వామి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## తాగునీటి సరఫరాలో సమస్యలుంటే సంప్రదించండి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** కమిషనర్ అండ్ డైరెక్టర్ పురపాలక శాఖ ఆదేశాల ప్రకారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు, లీకేజీలు ఉన్నయెడల క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వసంత్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్,8309960731, ఈ రాజశేఖర్ (ఓఎస్) వర్క్ ఇన్స్పెక్టర్ 8074138866, బంటు నారాయణ (ఓఎస్) వాటర్ సప్లై సూపర్వైజర్ 9391640311, పట్టణ ప్రజలు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

## శ్రీ లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న సిసిఎఫ్ ప్రభాకర్



**మంగపేట ఏప్రిల్ 08(జనంసాక్షి) :** మల్లూరు క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని సోమవారం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ అలాగే తాడ్వాయి ఎఫ్ఆర్ఓ సత్తయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ సంప్రదాయ ప్రకారం ఈశ్వర్ చంద్ శర్మ,రాఘవాచార్యులు స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారి కి వారి పేరుమీద అర్చన చేసి స్వామి వారివిశిష్టతను వివరించారు. తదనంతరం ఆశీర్వదనం చేసి తీర్థ ప్రసాదాలు, శేషావస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రవిచందర్‌పై తప్పుడు ప్రచారం సబబుకాదు

**మంగపేట ఏప్రిల్ 08(జనంసాక్షి) :** ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవి చందర్ ములుగు ఏరియా డాక్టర్ జగదీష్ రవిచందర్ పై తప్పుడు ప్రచారం సబబు కాదు అని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు.సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ డాక్టర్లు అంటే దేవుళ్ళతో సమానమని అలాంటిది వారు ప్రాణపాయ స్థితిలో ఉన్న వారి పై నిర్లక్ష్యధోరణి వహిస్తున్న ములుగు ఏరియా సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్ పైన జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులచే వెంటనే విచారణ చేపట్టాలని నరేందర్ డిమాండ్ చేశారు.ఆదివారం రాత్రి జీవంతరావుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గూర్చి పోన్ కాల్ చేయగా ఎన్ని సార్లు చేసిన స్పందించక పోగా కావాలని మా నాయకుడి పైన మొదట అణిచిత వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టి,నిర్లక్ష్యపు మాటలు మాట్లాడి ఆ తర్వాత రవిచందర్ మాట్లాడిన మాటలకు రికార్డ్ చేసి కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ములుగు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ జగదీష్ పై ఉన్నతధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కు కుర్సం రమేష్ , జనగం భానుచందర్, ఉజ్వల్ బొడ జయరాజు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

- ఇద్దరిపై కేసు : ఎస్ఐ

**చిట్యాల ఏప్రిల్ 8 (జనంసాక్షి)** ప్రభుత్వ నిషేధిత 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..చల్లగరిగ గ్రామ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా ఉన్న బొలెరో వాహనం తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యంను పట్టుకొని జూకల్ గ్రామానికి చెందిన సౌడ కిషన్, వ్యాను డ్రైవర్ చిలపాక అంజి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరిగొప్పుల, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** తరిగొప్పుల మండల కేంద్రంనికి చెందిన తాళ్ల పల్లి బక్కయ్య ఇటీవల తాడి చెట్టు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించగా మృతుని యొక్క కుమార్తె అంజలీ పదవ తరగతి 2010-2011, బ్యాచ్ కు చెందిన స్నేహితులు తలా కొంత డబ్బు వేసుకునే వారి కుటుంబానికి మేమున్నామంటూ అండగా 10100 రూపాయలు సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులకు అందించారు కార్యక్రమంలో రాజు సంపత్ సృజన కుమార్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ ఏప్రిల్8(జనంసాక్షి)**గ్రామీణ క్రీడా పోటీలు వలన స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. సోమవారం రోజున మండలం లోని పట పడి తండా గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగి ంపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజ రయ్యా రు. ఆటల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు గ్రామస్తులు సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు క్రీడల్లో గెలుపోటములు సహజ మేనని, క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుందని, క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి టోర్నమెంట్ లు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభి మానులు గ్రామ పెద్దలు మాజీ ఆడే రాంచందర్ క్రీడాకారులు యువకులు హాజరయ్యారు.

# ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు



**ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**రానున్న రంజాన్ పర్వది నాన్ని పురస్కరించుకొని ఈద్గా పరిసరాలలో పారిశుద్ధ్య పను లను చేపట్టారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం స్వయంగా పర్యవేక్షిం చారు. ముస్లిం సోదరులకు ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండా లని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఏడు లాగానే ఈ ఏడు కూడా ఈద్గా పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ కుర్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ షబ్బీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకుడు సలీం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని కావ్య



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 08 (జనం సాక్షి)** హన్మకొం డ లోని వరంగల్ పార్లమెంట్ నియో జక వర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో ఏ ర్పాటు చేసిన పరకాల నియో జకవర్గం నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి థో కలిసి వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమలను గాలికి వదిలి కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, అలాంటి మతత్వ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కార్యకర్తలకు మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం, రేపు కేంద్రంలో కూడా అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. దీనికోసం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామని కార్యకర్తలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, మీ ఇంటి ఆడబిడ్డగా నిండు మన సుతో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి ఆదరణే నా గెలుపుకు పునాది

## ఇఫ్తార్ విందులో బి ఆర్ ఎస్ అభ్యర్థి



**ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**అన్ని వర్గాల ప్రజలు, నాయకుల ఆదరణనే నా గెలుపుకు బాటలు వేస్తున్నాయని బిఆర్ఎస్ పార్లమెంట్ అ భ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం రాత్రి ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నియో జకవర్గ ఇన్చార్జి బుక్య ఝాన్సన్ నాయక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలప్ డంతో పాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యకర్తలతో పాటు ఇతర పార్టీల నాయకులు, అభిమానులు, పూర్వపరిచయస్తులు నన్ను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. నా గెలుపు కోసం అన్ని వర్గాల వారు ముందుండి నన్ను గెలిపించే దిశగా పయనింప చేస్తున్నారన్నారు. ఎదుటి పార్టీలు చేసిన అరాచకాలే బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు పునాదిరాళ్లు అన్నారు. గద్దె దిగినంత మాత్రాన ప్రజల ఆదరణ లేదు అనే దుష్ప్రచారం ఒక అపోహ మాత్రమే అన్నారు. కొందరు స్వార్థపూరిత నాయకులు పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలు, ప్రజల ఆదరణ తమ వెంటే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఆయన సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆ పార్టీలో ఉన్న క్యాడర్ కు మోసం చేశాయని, పూర్వ నాయకులను, కార్యకర్తలను విస్మరించి కొత్తవారికి అవకాశం కల్పించి వారి స్వార్థాన్ని స్పష్టం చేశాయని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నన్ను ప్రజలు ఆదరించి గెలిపిం చాలని నా సేవలు ప్రజలకే అంకితం అని అన్నారు. ప్రజలకు అందు బాటులో ఉండి సేవ చేయడమే నా విధి అని అన్నారు. నా వృత్తి ప్రవృత్తి రాజకీయం ఒక్కటే అని ఈ సందర్భంగా సక్కు స్పష్టం చేశారు.



# శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ బ్యూరో, మార్చి 08( జనంసాక్షి ):** పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. సోమవారం ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షెడ్యూల్ కు లాల అభివృద్ధి శాఖపోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి 86 మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాల పరిధి శిక్షణ కార్యక్రమాలకు 55 మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జూన్ లో గ్రూప్-1, ఆగస్టులో గ్రూప్ -2 పరీక్షలతో పాటు ఉపాధ్యాయ పరీక్ష లు ఉన్నందున పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న షెడ్యూల్ కులాల యువత అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత అంది వ్వాలని గొప్ప ఉద్దేశంతో భోజన వసతి తో కూడిన శిక్షణ కార్యక్ర మాలను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక ఇతరత్రా బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్, బి హెచ్ ఈ ఎల్, ఎన్టిపిసి, కోల్, వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాల కొరకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ, ఆత్మ ధైర్యంతో, ఆశాభావంతో, పోటీ తత్వాన్ని అలవర్చుకొని శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ఆన్లైన్లో కూడా పోటీ పరీక్షలకు సంబంధించి అత్యంత విలువైన విజ్ఞానాన్ని అందించే వీడియోస్ లభ్యమవుతున్నాయని, విద్యార్థులు గమనించి ప్రతిక్షణం విలువైనదిగా గ్రహిస్తూ, నిరంతరం తప్పిస్తూ ఇష్టతతో కోరుకున్న రంగంలో ఉద్యోగం పొందాలన్నారు. ప్రతివారం యువత పొందిన శిక్షణపై అధ్యాపకులు పరీక్షలు నిర్వహిస్తున్నందున శ్రద్ధ వహించాలన్నారు. రోజువారి దినపత్రికలు అధ్యయనం చేయాలని కరెంట్ అఫైర్స్ పై దృష్టి పెట్టాలన్నారు. నిరంతరం తపిస్తే గెలుపు మీదే అవుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి అధ్యాపకులు, నిర్వాహకులు కవిత, సి.హెచ్. రామనర్సయ్య, ఆర్. అనిల్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

## పలువురు విద్యార్థుల రిక్రూట్మెంట్
## ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి వెల్లడి

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 08 (జనం సాక్షి)** హన్మకొండలోని




సుబేదారిలోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ జరిగింది. 70 మంది విద్యార్థులు హైదరాబాద్ ఆధారిత యం. ఎస్. యన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్లేస్ మెంట్ పొందారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ ఎంపికకు ముందు ప్రీ–ప్లేస్మెంట్ టాక్, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్ రౌండ్లు జరిగాయి. మొత్తం 70 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజర య్యారు, వీరిలో 8మంది బీఎస్సీ (రసాయన శాస్త్రం విద్యార్థులు, 4 మంది ఎమ్మెస్సీ (అనలిటికల్) విద్యార్థులు మరియు 10మంది ఎమ్మెస్సీ (ఆర్గానిక్) విద్యార్థులు ఉద్యోగాలకు అధికారికంగా ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఇంటర్న్ షిప్ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. వారికి ఇంటర్న్షిప్ సమయంలో రూ.2. ఓ ఎల్ పి ఏ జీతం , అది పూర్తయిన తర్వాత సంవత్సరానికి రూ. 2.1 లక్షల జీతం నుండి 2.5 లక్షల జీతం వరకు ఇవ్వబ డుతుంది. కళాశాల ప్రిన్సిపాల్ యస్ జ్యోతి పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ప్లేస్మెంట్ సెల్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్లేస్మెంట్ సెల్ డేరెక్టర్ కిరణ్ కుమార్ బొల్లం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాము ఎంచుకున్న రంగంలో అనుభవాన్ని పొందేందుకు , వారి భవిష్యత్ వృత్తికి కీలక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇంటర్న్షిప్ ఒక విలువైన అవకాశం, ఇది అకడమిక్ లెర్నింగ్ , రియల్ వరల్డ్ అప్లికేషన్ మధ్య అంతరాన్ని తగ్గించడానికి దోహద పడుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ప్లేసమెంట్ డైరెక్టర్లు కిరణ్ కుమార్ బొల్లం, రమణబాబు, రెహమాన్, శ్రీదేవి ,అధ్యాపకులు వారిని అభినందించారు.

# కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 08 , ( జనం సాక్షి ) :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యకి అత్యధిక మెజార్టీఇచ్చి గెలిపించుకుం టామని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ చల్లా తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ పాలనలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయకుండా బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి రైతుల పంటలకు కనీసం మద్దతు ధర లేకుండా నల్ల చట్టాలుతయారు చేసి రైతుల రుణమాఫీ చేయకుండా ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింద ని అన్నారు. 10 సంవత్సరాలు బిజెపి అధికారంలో ఉండి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,నిత్యవసర ధరలు ఆకా శాన్ని అంటి ఉన్నాయని దీంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారనిఅన్నారు.ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి500 గ్యాస్,200 యూనిట్ల కరెంటు జీరోబిల్లు, ఆరోగ్యశ్రీ, అనేక ఉచిత పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా సామాజిక సేవకురాలు డాక్టర్ మెజార్టీ తో గెలిపిస్తామని అన్నారు.

# త్రైత శకం 46 యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



**జనగామ బ్యూరో, మార్చి 08(జనంసాక్షి ):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్ ను జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఆవిష్కరించారు. సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే క్రోధి నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారులి తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు




**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 08 , (జనం సాక్షి ) :**డివిజన్ కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి వేసవి కాలం ఎండ తాపం నుండి కొంత ఉపశమనం పొందేలా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా న్ని రెవెన్యూ డివిజనల్ అధికారి ఘన్పూర్ డిఎస్ వెంకన్న చేతులమీదుగా ప్రారంభం చేయడం జరిగింది. రాబోవు పార్లమెంటు ఎన్నికల తేదీ చలివేంద్రమును వినియోగించుకున్న ప్రతిఒక్కరు పోలింగ్ తేదీ తెలుసు కొని గుర్తు పెట్టుకొని కచ్చితంగా ఓటు వేయుట కొరకు చలివేంద్రం ఫ్లెక్సీ పైన రాబోవు పార్లమెంట్ ఎన్నికల తేదీ అనగా 13-05-2024 తేదీని రాయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ ఐ అర్జున్, ఆర్ఐ రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అంగడిలో మౌలిక వసతులు కల్పించాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి



**తొర్రూరు ఏప్రిల్ 08 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద రెండవ అంగడిగా పేరుగాంచిన తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పశువుల సంతలో కనీస వసతులు లేక సంతకు వస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. మూగజీవాలకు సంతలో నీటి తొట్లు ఉన్న అవి నిరూపయగంగా ఉంటున్నాయని నీరు లేక మూగజీవాలు దప్పికతో అల్లాడిపోతున్నాయని... ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకమండలి స్పందించి పశువుల సంతలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక మండలికి సంతలో పేరుకుపోయిన పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ ఒక మహబూబాబాద్ జిల్లా నుండి కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి అనేకమంది వ్యాపారులు రైతులు పశువులు గొర్రెలు మేకలు అమ్మకం కొనుగోలుకు అధిక సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారని... ప్రతి మంగళవారం నిర్వహించే అంగడిలో పెద్ద మొత్తంలో మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులైన త్రాగునీరు నీడ పరిశుభ్రత మూగజీవాలకు ఉన్న నీటి తొట్లలో నీరు తదితర వాటిని ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా చుట్టూ ప్రహరీ గోడ గేట్లు లేకపోవడం వల్ల రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు పశువుల సంత అడ్డాగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గం స్పందించి పశువుల సంతలో గేట్లు ఏర్పాటు చేయడమే కాకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం తీసుకున్న మున్సిపల్ చైర్మన్ స్పందించి మాట్లాడుతూ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పాలక మండలి తో చర్చించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల నాయకులు మర్క సాంబయ్య, తిమ్మిడి రవి, స్వామి, దర్గయ్య తదితరులు ఉన్నారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**నెరడిగొండఏప్రిల్8 (జనంసాక్షి )**ఎండతీవ్రత రోజూ రోజుకు పెరుగు తున్న నేపథ్యంలో గ్రామా ల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని ప్రతి మండల ప్రత్యేక అధికారులను ని యమి స్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచే శారని మండల ఎంపిడిఓ రాజ్ వీర్ అన్నారు. సో మవారం రోజున మం డలంలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా జీపీ సెక్రెటరీలు భాగస్వాములై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలలో పైప్ లైన్ చిన్న చిత్తక సమస్యలు ఉంటే సరే చేయాలని తెలిపారు.ఉన్న బోర్లకు మరమ్మతులు చేయించి నీటి ఎద్దడి తలెత్తకుండా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల జీపీ ప్రత్యేక అధికారులు ఎంపిఓ ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ జీపీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి గుడికి కుండలు అందజేత



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 08 (జనం సాక్షి)** వరంగల్ మహానగరంలోని భద్రకాళి గుడికి ప్రతి సంవత్సరం మాదిరిగా ఉగాది ముందు రోజు పచ్చడ కుండలు అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవునూరి రామ్మూర్తి , జిల్లా అధ్యక్షుడు రుద్రాంపు కుమారస్వామి, కుల పెద్దమ నుషులుఆవునూరి నాగరాజు, సముద్రాల రాజు, కోటి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బెల్లంపల్లి సురేష్



**మహదేవపూర్ ఏప్రిల్ 8 (జనం సాక్షి ).** ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రోజున మహ దేవ పూర్ లో సమావేశం ఏర్పాటుచేసి కుల సంఘాల సమక్షంలో అంబేద్కర్ జయంతి. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బెల్లంపల్లి సురేష్ ను. జనరల్ సెక్రెటరీ గడ్డం స్వామి ఉపాధ్యక్షులుగా దుర్గం పోషన్న. కోశాధికారి మెరుగు లక్ష్మణ్. ఆర్గనైజింగ్ కార్యదర్శి కాల్నేని రాములు. సం యుక్త కార్యదర్శి పంతగాని శ్రీనివాసులు ఏకగ్రీవంగా నియామకం జరిగిందని తమ ప్రక టనలో పేర్కొన్నారు. ఎన్నికైన ఉత్సవ కమిటీ పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తాడిచర్ల లో చలి వేంద్రం ఏర్పాటు

### మండల ప్రత్యేక అధికారి ఆదేశాలతో



**మల్హర్, ఏప్రిల్ 08 (జన ంసాక్షి)** మండల కేంద్ర మైన తాడిచర్ల గ్రామం లో ని హనుమాన్ సెంటర్ వద్ద ఎంపిడిఒ శ్యామ్ సుందర్ మండల ప్రత్యేక అధికారి అవి నాష్ అదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం మా ట్లాడుచు ప్రజలు అవ సరం ఉంటేనే బయటి వెళ్ళాలి వేసవి ఎండలు చాలా ఎక్కువ గా ఉన్న కారణం గా ప్రజలు చాలా జాగ్రత్త గా ఉండాలి అని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయం లో తల్లిదండ్రులు చాలా జాగ్రత్త ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి మల్లికార్జున్, కారోబార్ అజ్మత్ అలీ జిపి సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఊడుగుల వెంకన్న



**డోర్నకల్ /సీరోల్ ఏప్రిల్ 8 ( జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర,గ్రామ ప్రజలకు ,కాంగ్రెస్ నాయ కులకు, కార్యకర్తలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడు గుల వెంకన్న తెలుగు సంవ త్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమ వారం సీరోల్ మండలం చిలుకాయలపాడు గ్రామ ంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఇంట్లో సుఖ సంతోషాలు, అష్టైశ్వ ర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జీవితంలో సుఖం, దుఃఖం కష్టం నష్టం అన్ని ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడలానే సందేశం ఉగాదికి తయారు చేసే షడ్రుచుల సమ్మేళనం తెలియజేస్తుందని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి, సంక్షేమం సునాయాసంగా సాధించవచ్చని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో నూతన ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు.

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య నివారణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మనోహర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి నీటి సమస్య ఉన్నా ఫోన్ నెంబర్ 9666606307 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల పక్షాన పోరాటం చేసే వారిని గెలిపించండి

### సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

**బచ్చన్నపేట ఏపీలో 8( జనం సాక్షి)** ప్రజా సమస్యలపై ప్రజల పక్షా న పోరాడే వారిని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని భువ నగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. సోమవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇన్చార్జి సుంచు విజేందర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావే శానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచి త్తుగా ఓడించాలన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గము అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని అన్నారు . మరో పక్క ప్రశ్నించే వారిని



ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి మాట్లాడుతూ జనగామ నియో జక వర్గం అభివృద్ధికి ఆ మెడ దూరంలో ఉన్నదని జనగామ ప్రాంతంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ మండల నాయకులు అన్యబోయిన రాజు పర్వతం నర్సింలు కడకంచి బాలరాజు శోభ తాడెం రాములు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

### హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొర్రూరు టౌన్ :ఏప్రిల్ 8 (జనం సాక్షి)** తొర్రురు పట్టణంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో, పట్టణ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియో జకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మరియు మాజీ ఉపము ఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ డోర్ లు తెరుస్తాం.. పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ చేస్తాం, ఎంతో మంది టచ్ లో ఉన్నారు చేర్చుకునే టైం వచ్చింది, ఊరూరా చేరికలను నిర్వహిస్తాం, కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగ చేస్తాం.పాతవాళ్ళు ఎవ్వరూ అనవసరంగా పరేషాన్ కాకండి మీరు పడిన కష్టం మాకు తెలుసు మీ.. వెంట మేముంటాము అని అన్నారు, నిరాధార విమర్శ లను, అవాస్తవ ఆరోపణలను ఎక్కడ ి కక్కడ తిప్పికొట్టండి సోషల్ మీడియాను విరివిగా వాడుకోండి అని తెలిపారు.పార్లమెంట్ ఎన్ని కల్లో పాలకుర్తి సత్తా చాటాలి అసెంబ్లీ ఎన్నికలకంటే ఎక్కువ మెజా రిటీ అందించాలి.. మీరంతా పార్టీకోసం కష్టపడ్డవారే అందరూ కలిసి కట్టుగా కష్టపడి ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మీతో కలిసి నడుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది, ఝాన్సి రెడ్డి కుటుంబంతో 15 సంవత్సరాల అనుబంధం మాది, ఒక్కసారిగా పాలకుర్తిలో ప్రభంజనం సృష్టించారు, అందరి చూపు పాలకుర్తి నియోజకవర్గం పై తిప్పుకున్నారు.రాక్షస పాలన నుండి యశస్విని రెడ్డి మీ అందరికి విముక్తి కల్పించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని పార్టీలో చేరాను అని తెలిపారు, మీ అందరికోసం పని చెయ్యడానికి కడియం కావ్య ముందుకు వచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, పట్టణ, మరియు మండల పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి

**నెక్కొండ ,ఏప్రిల్ 8 (జనం సాక్షి ):** మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో మండలంలో గ్రామాల వారిగా వేసవిలో తాగునీటి సరఫరా కొరకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం నెక్కొండ మండలంలోని అప్పాల రావుపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సరఫరా అవుతున్న నీటి సరఫరా తీరును పరిశీలించారు. మిషన్ భగీరథ కు ప్రత్యామ్నాయంగా అవసరమైనచో గ్రామంలో గల వ్యవసాయ బావిని పరిశీలించి ఏప్పటికప్పుడు శుభ్రంతో పాటు క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, శాఖ సంయుక్త సంచాలకులు ఉష దయాల్,



ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ రాజేష్, ఎంపీ ఓ సతీష్ వి ఎస్ ఓలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈ ని వెంటనే సస్పెండ్ చేయాలి

**శ్రీశైలం భార్యకు విద్యుత్ శాఖలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి**

**సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య**



**పాలకుర్తి ఏప్రిల్ 08 (జనంసాక్షి)** జనగామ జిల్లా, పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామంలో ఏఈ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ ప్రమాదానికి గురై బైకానీ శ్రీశైలం మృతి చెందాడని. మృతుడి భార్యకు విద్యుత్ శాఖలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని. సంబంధిత ఏఈని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత జరిగిన సమావేశంలో సారయ్య పాల్గొని మాట్లాడుతూ స్థానిక ఏఈ ని కాపాడేందుకు సంబంధిత అధికారులు. కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఏఈ నిబంధనలకు విరుద్ధంగా ఎల్సి ఇవ్వడంతో విద్యుత్ ప్రమాదం జరిగిందని. శ్రీశైలం కుటుంబానికి 40 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలకు అక్కడి అధికారులను వెంటనే సస్పెండ్ చేశారు. ఘటన జరిగి మూడు రోజులైనప్పటికీ పాలకుర్తి ఏఈ ని ఎందుకు సస్పెండ్ చేస్తలేరని వారు అన్నారు. సంఘటన జరిగి రోజులు గడిచినప్పటికీ ఏఈని అరెస్టు చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత ఏఈ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని లేనియెడల సంబంధిత విద్యుత్ అధికారి సీఎండి నీ సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, బెల్లి సంపత్, పనికిర భాస్కర్, అన్ మ్యాన్.కార్మికులు బాదావత్ లక్ష్మణ్, కత్తుల సోమన్న, నార్లపురం పరశురాములు, తొట్టె సతీష్, మిట్టపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి ఆడ బిడ్డగా ముందుకొస్తున్నా ఆశీర్వదించండి

**వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య**

**మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన గండ్ర సత్తన్న,కడియం కావ్య**



**రేగొండ(గోరికొ త్తపల్లి) ,ఏప్రి ల్08(జనం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సోమవారం నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనరాయణ రావు,వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.మొదటగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టి అని,త్యాగలకు ప్రతిరూపంగా తెలంగాణ ఇస్తే పార్టికి అన్యాయం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ఇచ్చిన పార్టి కాంగ్రెస్ పార్టి అని పేద ప్రజలకు న్యాయం జరగాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలియించుకోవాలన్నారు.అది జరగాలంటే మన కాంగ్రెస్ పార్టి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం డాక్టర్ కావ్యనుగెపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినాఅదే విధంగ మునుముందు మరెన్నో చేయవలసి ఉంది. కావున ప్రజల ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలుపుకు సహకరించాలనికోరారు.ఇవ్వన్ని జరగాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో 50 వేళవేట్లు ఇచ్చినట్లుగానే అదే విదంగా పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీకి వరంగల్ సీటును కానుకగా ఇవ్వాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెప్పుకుని పనులు తెచ్చుకునే విధంగా మీరందరు సహకరించాలని కోరారు.పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్న,కావున మీరు దయతో నాకు అవకాశం ఇస్తే మి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు.ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు, ఆశీర్వదిస్తే మరింత దగ్గరగా ప్రజల్లో మమేకమై ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,మేకల బిక్షపతి, పన్నం రవి, రవి సామ్రాట్,పత్తి ప్రభాకర్ ,కనకం రమేష్, బోయిన వినోద్ కుమార్,నాయకులు కార్యక ర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**పాలకుర్తి ఏప్రిల్ 08 (జనంసాక్షి)** పాలకుర్తి మండలం, తీగారం గ్రామానికి చెందిన బైకాని శ్రీశైలం ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకుని, సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పుస్పంజిలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, మృతికి సంబంధించిన కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులతో మాట్లాడి శ్రీశైలం కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి నీ కోరారు, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బైకాని ఐలేష్, రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బెతి కుమారస్వామి, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, ఉన్నారు,

# ట్రాక్టర్ దొంగ రిమాండ్



**ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**ఈనెల ఆరవ తేదీ రాత్రి చోరీకి గురై న మహేంద్ర ట్రాక్టర్ కేసును పోలీ సులు చేదించారు. సోమవారం చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా ట్రాక్టర్ ఆచూకీ తెలిపినట్లు ఎస్సై జి .లింబాద్రి వివరించారు. ఎస్సై కథనం ప్రకారం ఘటన వివరాలు... పార్క్ చేసిన మహేంద్ర ట్రాక్టర్ ను దొంగిలించినట్లు జగిత్యాల జిల్లా సంఘం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అరేటి రవి గా గుర్తించి ఆయనను అదుపులోకి తీసుకుని విచారించగా ట్రాక్టర్ దొంగిలించి కడం మండలం మద్దిపడగ గ్రామంలో దాచినట్లు వెల్లడించాడని తెలిపారు. వెంటనే ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు. ట్రాక్టర్ దొంగిలించిన ఆరేటి రవిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. దొంగిలించిన ట్రాక్టర్, దొంగను గుర్తించుటలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై జి.లింబాద్రి తో పాటు సిబ్బంది మహేష్, భీమేష్ లను సిఐ సైదారావు అభినందించారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నవీన్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్08,జనంసాక్షి,,** పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం ఎస్ ఎఫ్ ఐ, సంఘాల ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యా ర్థులకు గత రెండు నెలల నుంచి తాగడానికి మంచి నీళ్లు ఇతర అవసరాలకు నీళ్లు అందడం లేదు అనే విషయం పరిశీలన లో వచ్చిందని, ఈ విషయాన్ని పాఠశాల వార్డెన్ ని నీళ్ల గురించి అడుగితే ఇంకా రెండే నెలలు ఉంది కదా అని నిర్లక్ష్యంగా, బాధ్యత లేకుండా మాట్లాడుతూ ఓపిక గా ఉండ ఒడి అనడం విడ్డూరంగా ఉందని విద్యార్థులకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని, విద్యార్థులకు నాసికరమైన భోజనం అందిస్తున్నారని మండిపడ్డారు., హాస్టల్ లలో ప్రభుత్వం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలి ,వెంటనే జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలి అని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నామత్కర్ నవీన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ టీ ఏ వి ఎస్ రాష్ట్ర సహాయకర్యధర్శి సోమేష్ తదితరులు పాల్గొన్నారు

# నీటి సమస్యపై కంట్రోల్ రూం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో నీటి సమస్యపై కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. పట్టణంలోని వార్డుల్లో నీటి ఎద్దడి, నీటి సరఫరాలో లికేజిలు ఏర్పడితే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో, లేదా మంచినీటి సరఫరా విభాగంలో సంప్రదించాలన్నారు. కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ 08735-222159, 9381664630, మంచినీటి సరఫరా విభాగం 888514995 కి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడికి ఘన నివాళి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 4, (జనం సాక్షి) :**మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓసి కార్మికుడు ప్రమా దవశాత్తు శనివారం చనిపోయిన పాయం వెంకటేశ్వర్లు కి ఆర్ కె పి ఓ సి పివో గోవిందరావు, మేనేజర్ సుధీర్, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళా కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమి షాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె పి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పెండింగ్ బిల్లుల వివరాలు అందించాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి)** :గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పథకం పనులు, వాటికి చెల్లించిన బిల్లులు, చెల్లించాల్సిన బిల్లులు, లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వివరాలు వారంలోగా అందచేయాలని ఎంపిడివో లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లింపు, పెండింగ్, వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కలు పెంపకం తదితర అంశాలపై ఎంపిడిఓ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూరే గొండ, గోరి కొత్తపల్లి మండలాల్లోని 35 గ్రామ పంచాయతిల మాజీ సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు రాలేదని వినతి పత్రం అందచేశారని, వారు చేపట్టిన పనుల వివరాల నివేదిక అందజేస్తే పెండింగ్లో ఉన్నబి ల్లులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్ఠిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకునర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలి పారు. గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25 లక్షల మొక్కలు నర్సరీల ద్వారా అందించామని ఈ సంవత్సరం 30 లక్షలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతల వల్ల నర్సరీల్లో మొక్కలుచనిపోయే ప్రమాదం ఉన్నందున షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలన్నారు.ఎంపిడివోలు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి నర్సరీలు పరిశీలించి, ఫోటోలు పంపాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 54 బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామని వాటిలో మొక్కలు చనిపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**చిట్యాల ఏప్రిల్ 8 (జనంసాక్షి )**మండలంలోని గోపాలపూర్ శివారు వెంకటేశ్వర్ల పల్లి లో సోమవారం టూ వీలర్ స్కిడ్ అయి అక్కడికక్కడే యువకుడు మృతి చెందాడు. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ గ్రామానికి చెందిన మృతుడు నాగుల శివకుమార్(28) ఉదయం తొమ్మిది గంటల సమయంలో తన ఇంటి వద్ద నుండి కర్కపల్లి గ్రామంలో డెకరేషన్ పని ఉండగా తన ద్విచక్ర వాహనంపై వెళుతూ మార్గమధ్యన వెంకటేశ్వర్లపల్లి శివారులో తనకు తానుగా బండి మీద నుండి స్కిడ్ అయి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా ఆ సమయంలో అటువైపు వెళుతున్న ఒక వ్యక్తి మృతుడి అన్న నాగుల సుదర్శన్ కి ఫోన్ ద్వారా తెలపడంతో వెంటనే అతను అక్కడికి వెళ్లి చూడగా తమ్ముడి తలకు బలమైన గాయం తగిలి చనిపోయాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఏ వై ఎస్ వెంకట్రావుపల్లి గ్రామ అధ్యక్షుడిగా పుల్ల సుమన్



**చిట్యాల ఏప్రిల్ 8 (జనం సాక్షి)** అంబేద్కర్ యువజన సంఘం వెంకట్రావుపల్లి (సి) గ్రామ అధ్యక్షుడిగా పుల్ల సుమన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏ వై ఎస్ మండల అధ్యక్షులు సరిగొ మ్ముల రాజేందర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మాస్ పవన్, ఉపాధ్యక్షులుగా పుల్ల సతీష్, దొడ్డి ఉషా కిరణ్ ,కుల్యాల నాగరాజు, కోశాధి కారి పుల్ల రమేష్, ప్రచార కార్యదర్శులు పుల్ల బన్నీ, పుల్ల శివ, కనకం రుషికేష్, పుల్ల సంజయ్ కుమార్ ,సహాయ కార్యదర్శులు పుల్ల నాగరాజు, చెరుకు సందీప్, పుల్ల వెంకటేష్, సాంస్కృత కార్యదర్శి దొడ్డి నాగరాజు, మాస్ రమేష్, కార్యవర్గ సభ్యులు పుల్ల గణేష్, పని గంటి రంజిత్, గిన్నారపు రంజిత్ ,పుల్ల చందు, దబ్బేట ఆకాష్ ,మాస్ అనిల్, ముఖ్య సలహాదారులు కనకం తిరుపతి, పుల్యాల సురేష్, కనకం సురేష్, లద్దునూరి ప్రభులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల అధ్యక్షులు సరికొ మ్ముల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, చిట్యాల ఎంపీటీసీ2 దొబ్బేట అనిల్, మండల ప్రధాన కార్యదర్శి జిల్లా సాంస్కృతిక కార్యదర్శి డిఎస్పీ జిల్లా నాయకులు పుల్ల అశోక్ ,మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్, కోశాధికారి దాసారపు నరేష్, మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది

### మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట జనం సాక్షి (ఏప్రిల్ 8)**ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో గల తాజ్ కుర్సీదా మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో గత 40 సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో సత్సంబంధాలతో గడుపుతున్నామని ప్రతి రంజాన్ మాసానికి వారితో కలిసి దాదాపు పది సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరుగుతుందని ఈ మాసంలో ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో పాటు ఐదు పూటల నమాజును ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థిస్తారని రంజాన్ నెల ఆరంభం నుండి మళ్లీ నెలవంక వచ్చేవరకు భక్తిశ్రద్ధలతో జాగరణలు చేసి నెల రోజున నెలవంక చూశాక రంజాన్ పండుగ పర్వదినాన్ని జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోల్ సాబ్ సాహెబ్ రాజా, ఎండి అఖిల్ పాషా, ముస్లిం పెద్దలు ఎండి ఆఫీస్, ఎండి ఖలీల్ ,ఎండి జలీల్ ,ఎండి మహబూబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, 22వ డివిజన్ జనరల్ సెక్రెటరీ తొగరు దేవేందర్, కాంగ్రెస్ నాయకులు జిజుల కార్తీక్ ,దేశి సందీప్ ,రాస మల్ల బాలు, తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు



### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి)** :జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని, అదే సమయంలో సమాంతరంగా మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేసే గోడ పత్రికను సోమవారం పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ అవిష్కరించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసుశాఖ పటిష్ఠ చర్యలు చేపడుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. నేటి యువత భావిభారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. దీనిని గుర్తించి డ్రగ్స్వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్తో పాటు, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాలపై ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించాలని, జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో అతిపెద్ద సవాలుగా మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు ఉంటాయని, వీటిని నియంత్రించేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, టాస్క్ ఫోర్స్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ రైతులకు నేటినుండి సాగునీటి విడుదల



### బీజేఎల్పీ నేత మహేశ్వరెడ్డీ

**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్08,జనంసాక్షి,,** ఎస్సారెస్పీ రైతులకు నేటి నుంచిసాగు నీటి విడుదల వేయునున్నట్లు శాసనసభ్యులు బీజేఎల్పీ నేత మహేశ్వరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శితో మాట్లాడి ఎస్సారెస్పీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేయడంతో అధికారులు నీటి విడుదలకు ఒప్పుకున్నారని తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని డిఫాక్టో సీఎం దోచుకెళ్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్సారెస్పీ నుంచి 8 టీఎంసీల నీటిని ఇక్కడి నుంచి తీసుకెళ్లారని,చేతికొచ్చిన పంట ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారని,42 ముంపు గ్రామాలు వ్యవసాయంమీదే బతుకుదెరువు ఉన్నదని అన్నారు. సరస్వతి కెనాల్ ద్వారా 6 టీఎంసీల నీరు అలాట్ చేస్తే...కేవలం నాలుగున్నర టీఎంసీల నీరు మాత్రమే ఇచ్చారని ,ప్రాజెక్టు ఎండిపోయిందని మిగతా టీఎంసీన్నర నీరు ఇవ్వలేదని మండిపడ్డారు .ఇలా...ఉత్తర తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తే చేతులు గట్టుకొని కూర్చోమని రైతులతో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ధ్వజమెత్తారు.మంత్రి శ్రీధర్ బాబు తీరుతో అన్నదాతలకు తీవ్ర నష్టం జరుగుతుందని,ఎస్సారెస్పీ ముంపు గ్రామాలకు కూడా నీరివ్వడం లేదని,పంటలు ఎండినష్టపోయి, రైతులు అప్పులపాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారుఅన్నదాతల దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వమే కారణమని,రైతుల పక్షాన వారికి న్యాయం జరిగే వరకు మేమూ అండగా ఉంటాం అని భరోసా కల్పించారు.ఈసమావేశంలో ముధోల్ శాసనసభ్యుడు రామారావు పటేల్,సిర్పూర్ ఎం ఎల్ ఏ పాల్వాయి హరిశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.